77124

# ఆ అమ్మాయి

## ప్రభాకర్

గోదావరి ఎక్స్‌ప్రెస్ ఒకటవ నంబర్ ప్లాట్‌ఫాం మీద ఆగింది. రాంబాబు హడావుడిగా బోగి నెం.3 దగ్గర కొచ్చాడు. ద్వారంవద్ద అతికించిన రిజర్వేషన్ ఛార్ట్‌లో తన పేరు చూసుకొని కంపార్ట్‌మెంట్‌లోకి అడుగు పెట్టాడు. సూట్‌కేస్‌ను తన సీట్ క్రింద పెట్టి కూర్చుని ఒక్కమారుగా ఎదురుగా కూర్చున్న ఓ పద్దెనిమిదేళ్ళ అమ్మాయిని చూశాడు.

ఆ అమ్మాయి ఏదో వారపత్రిక చదువుకొంటూంది. నఖశిక పర్యంతం ఆమెను పరీక్షించాడు. పసుప్పచ్చ వోణీ, ఎరుపు లంగా, బ్లౌజు చేతులకు రంగురంగుల పూలు కుట్టివున్నాయి. ఆ డ్రెస్ ఆ అమ్మాయికి ఎంతో నప్పింది. కాదు. కాదు. అలాంటి అమ్మాయి అటువంటి బట్టలు ధరించడమే ఆ బట్టలకు అందం వచ్చింది.

సన్నని పెదాలు, ఏ వంపూలేని తిన్నని ముక్కు. పసిమి నిమ్మ ఛాయ. గులాబీ రంగు చెక్కిళ్ళు, లేడి కళ్లు. ముఖారవిందాన్ని తనివితీరా చూశాడు రాంబాబు.

'అమ్మాయ్ భోజనంచేద్దామా' పక్కనే కూర్చున్న అరవయ్యేళ్ల బామ్మగారు ఆ అమ్మాయిని అడిగింది.

> కంపార్ట్‌మెంట్‌లో కూర్చున్న కుర్ర పెద్ద మగాళ్లు ఆ అమ్మాయి వంక కన్నార్పకుండా చూస్తున్నారు. రాంబాబుకి కొంత జెలసీ పెరిగింది వాళ్లమీద. ఆ అమ్మాయి గుడ్‌నైట్ చెప్పి పడుకుంది. రాంబాబు . . .

'ఇప్పుడప్పుడే ఆకలిగా లేదు బామ్మ. మరో గంటయితే ఖాజీపేట వస్తుంది. అప్పుడు భోంచేద్దాం. త్రాగడానికిం మంచినీళ్లు పట్టుకోవచ్చు' అని మళ్లీ పత్రిక చదవడంలో మునిగిపోయింది. బామ్మగారు 'సరే అమ్మా' అంటూ ఓ పక్కగా నడుం వాల్చింది.

బండి వేగంగా వెళుతోంది. చల్లని గాలి కంపార్ట్‌మెంట్ అంతా ఆవరించుకొంది. రాంబాబుకి సిగరెట్టు కాల్చటం అలవాటులేదు. పక్కవాళ్లనుచూస్తే కలిపించి మాట్లాడేవాళ్లలా లేరు. ఓమారు మళ్లీ ఆ అమ్మాయి వైపుచూశాడు. ఆమె కిటికీవైపు ఆకాశంలో రైలుతోపాటు వస్తున్న చంద్రుణ్ణి చూస్తోంది.

"ఏమండీ మీరు ఇంకా చదువుతారా లేకపోతే ఓమారు ఆ పత్రిక ఇస్తారూ" అడిగాడు రాంబాబు ఆ అమ్మాయిని.

రాంబాబు వైపు ఓమారు చూసి 'తీసుకోండి' అని పత్రిక అందించింది. పత్రిక చూశాడు. 'ఆంధ్రభూమి.' తనకు నచ్చిన, మెచ్చిన పత్రిక అని సంతోషించాడు. పేజీ పేజీ తిరగేశాడు. తనకు నచ్చిన పేజీ 'అడగండి చెబుతా' చదివి తనలో తనే నవ్వుకుంటున్నాడు.

'ఏమండి అంత నవ్వొచ్చే విషయాలున్నాయా అందులో' ఆ అమ్మాయి రాంబాబుని పలకరించింది. రాంబాబు కించిత్తుసిగ్గుపడ్డాడు. తనకు తెలియకుండానే అంత గట్టిగా నవ్వినందుకు.

'ఈ శీర్షిక అంటే నాకు చాలాఇష్టం. సరదాగా కూడా ఉంటుంది' అని ఆ పేజీ ఆ అమ్మాయికి చూపించా డు. ఆ అమ్మాయి నవ్వింది.

'మీరు ఎందాకా వెళుతున్నారు?' మాటలు కలిపాడు రాంబాబు. వాల్తేరు అంది ఆమె. 'నేను అక్కడికే' అన్నాడు తను. మళ్లీ అడిగాడు 'వాల్తేరులో మీరెక్కడుంటారు'. 'జగదాంబ దగ్గర' జవాబిచ్చింది. 'నేను చిన వాల్తేరులో ఉంటున్నాను' అన్నాడు మళ్లీ తనే. కొంతసేపు మౌనం. పుస్తకం చదువుతూనే రాంబాబు ఆ అమ్మాయిని ఓరకంటగా అప్పుడప్పుడూ చూస్తున్నాడు. ఈ అమ్మాయ్ అర్ధాంగి అయితే తను ఎంత అదృష్టవంతుడు. తన ఆలోచనలు ఇంటివైపు మళ్లాయి.

హైదరాబాద్‌లో ఓ ప్రభుత్వ సంస్థలో ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. రెండురోజులు సెలవుపెట్టి అర్జంటుగా రమ్మని టెలిగ్రాం ఇచ్చాడు రాంబాబు నాన్న. గత రెండేళ్లుగా రాంబాబు తల్లిదండ్రులు పెళ్లి పెళ్లి అని వెంట బడుతున్నారు. ఈసారికూడా ఏ అమ్మాయి పెళ్లి చూపులకో అని అనుకున్నాడు. విసుక్కున్నాడు. కాని తప్పలేదు. రాంబాబు బయలుదేరాడు. ఒకవేళ పెళ్లి చూపులే అయితే ఇంతకుముందు చూసిన అమ్మాయిలలాగే తనకు వచ్చదేమోనని భయపడుతూనే ఉన్నాడు.

రైలు ఖాజీపేట స్టేషన్లో ఆగింది. బామ్మగార్ని లేపి అమ్మాయి టిఫిన్ బాక్స్‌లోవున్న భోజనాన్ని రెండు ప్లేట్లలో సర్దింది. 'మీరు భోంచేస్తారా' అని మర్యాదకొద్దీ ఆ అమ్మాయి రాంబాబుని అడిగింది. 'అబ్బే వద్దండి. నేను క్రిందకువెళ్లి భోంచేసి వస్తాను' అని చెప్పి అక్కడినుండి ప్లాట్‌ఫాం మీదకు దిగాడు.

పది నిముషాల్లో కాఫీ టిఫెన్ చేసి ఆ అమ్మాయి వున్న కిటికీ వద్దకు వచ్చి నిల్చున్నాడు. వాళ్లు అప్పుడే భోంచేసి మంచినీళ్లు త్రాగారు. వాటర్ బాగ్ ఖాళీ అయింది. ఆ అమ్మాయి మంచినీళ్ల కోసం దిగుబోతూంటే బామ్మ అంది. "అమ్మాయి జాగ్రత్త బండి కదిలిపోతుందేమో త్వరగా వచ్చేయ్" అని. "మరేం భయపడకు బామ్మా ఇప్పుడే వచ్చేస్తా" అంటూ క్రిందకు దిగింది. అప్పుడు చూశాడు రాంబాబు. వెంటనే ఆ అమ్మాయి దగ్గరకు వెళ్లి "ఇటివ్వండి నేను నీళ్లు తెస్తాను" అని చేయి అందించాడు.

"పరవాలేదండి ఇక్కడే కదా" అంటూ నీళ్ల పంపువైపు నడిచింది. పైపు దగ్గర పెద్ద లైను. ఆ అమ్మాయి రెండు నిముషాలు నిలుచుంది. బండి కదిలిపోతుందేమో అన్న ఆతృత. ఇది గమనించిన రాంబాబు ఆమె చేతిలోని వాటర్ బాగ్ తీసుకుని "మీరు వెళ్ళండి నేను తెస్తాను" అన్నాడు. అమ్మాయి కృతజ్ఞతాపూర్వకంగా 'థాంక్స్' అంది.

మరో ఐదు నిముషాల్లో వాటర్ బాటిల్‌లో నీళ్లుపట్టి ఆ అమ్మాయి చేతికందించాడు. ఇంతలో రైలు కదిలిపోయింది. అందరూ హడావుడిగా తలుపు దగ్గర ఊచలుపట్టుకొని ఎక్కుతున్నారు. రైలు వేగం పుంజుకుంది. రాంబాబు ఇక ఆ కంపార్ట్‌మెంట్‌లో ఎక్కడలేడని నిర్ణయించుకొని వెనుక కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కేశాడు.

రెండు స్టేషన్ల తర్వాత తన కంపార్ట్‌మెంట్‌కి వచ్చాడు. ఆ అమ్మాయి బాధగా అంది. 'ఐయామ్ వెరీ సారీ అండి. నాకోసం మీరు చాలా శ్రమ తీసుకున్నారు' అని. 'మరేం ఫరవాలేదండి' అన్నాడు ఆమె అలా అన్నందుకు. బామ్మగారు రాంబాబుని మెచ్చుకుంది. ఆ అమ్మాయితో ఇప్పుడు రాంబాబుకు చనువు పెరిగింది. సినిమా కబుర్లు రాజకీయాలు, పుస్తకాల కబుర్లతో రాత్రి పన్నెండు వరకు మాట్లాడుకున్నారు. కంపార్ట్‌మెంట్‌లోకూర్చున్న కుర్ర పెద్ద మగాళ్లు ఆ అమ్మాయి వంక కన్నార్పకుండా చూస్తున్నారు. రాంబాబుకి కొంత జెలసీ పెరిగింది వాళ్ల మీద. ఆ అమ్మాయి గుడ్‌నైట్ చెప్పి పడుకుంది. రాంబాబు ఆమెను చూస్తూ ఓ గంట తర్వాత నిద్రలోకి జారాడు.

వాల్తేరు స్టేషన్లో ఆ అమ్మాయి, బామ్మగారు దిగారు పెట్టె బెడ్డింగ్‌తో. వాళ్లను అనుసరించాడు రాంబాబు. వాళ్లు ఆటో ఎక్కుతూ వుండగా వుంటానండి అని ఆ అమ్మాయికి చేయివూపాడు రాంబాబు. "చా లా థాంక్స్ అండి" అని ఆ అమ్మాయి చేయి వూపింది.

* * *

పెళ్లి చూపులకని సూటు వేసుకొని ముస్తాబయ్యాడు రాంబాబు. తల్లిదండ్రుల వెంట

ఆటోలో బయలుదేరాడు. ఆటో తిన్నగా జగదాంబా థియేటర్ సందువైపు మళ్ళింది. రాంబాబుకు ట్రైనులోని అమ్మాయి గుర్తుకొచ్చింది. ఆ అమ్మాయి ఈ ప్రాంతంలోనే వున్నట్టు చెప్పింది. దారిలో ఎక్కడన్నా ఎదురయితే బాగుణ్ణు అనుకున్నాడు.

ఆటో వెళ్లి ఒక ఇంటి ముందు ఆగింది. ఓ నలభైఏళ్లతను ఎదురుగా వచ్చి రండి రండి అని మర్యాదగా ఇంట్లోకి ఆహ్వానించాడు. ఈ తతంగాలన్నీ చూపిన అన్ని పెళ్లి చూపులలో జరిగినవే. ఇల్లంతా



# ఆంధ్రభూమి

సచిత్రవారపత్రిక

## జన్మదిన సంచిక ప్రత్యేకతలు

* కథల పోటీ ఫలితాలు
* అచెతో ఇంటర్‌వ్యూ నువ్వుచెళ్లు వానసిరా
* అమావాస్య సూర్యుడు ఎన్.జయంతి
* మల్లిక్ స్పెషల్‌టీ
* కరుణాకర్ కిట్టూ
* ఉత్తమ్ భాగవతం
* హాస్య కవితల పోటీ ఫలితాలు
* బొమ్మదేవర సెన్సేషన్
* సత్యమూర్తి అంతా మన మంచికే
* జయబాబు అది మాత్రం అడక్కు
* పావనీ పొయిట్రీ
* సంగారెడ్డిలో మిస్టరీ
* తెలుగు పత్రికల చరిత్రను ఒకకుదుపు కుదిపే ప్రకటన?

మెచ్చే పేజీలు నచ్చే ధర




హింస

"ఎప్పుడూ ఆ టీవీ ముందేనా?" లోపల్నుంచి అరిచింది మీనాక్షి — భర్తని.

"ఏ హింసయితేనేం కానీలే" విరక్తిగా జవాబిచ్చాడు వేమనరావు.

మన్నవ సుధాకర్ (విజయవాడ)

పక్కాగా అలంకరింపబడివుంది. ముగ్గురు నలుగురు ముత్తయిదువులు అటూ ఇటూ హడావుడిగా తిరుగుతున్నారు. ఇల్లు చూస్తే బాగావున్న వాళ్లలాగే కనిపిస్తున్నారు. రాంబాబు సోఫాలో చతికిలబడ్డాడు. పరిచయ వాక్యాలు అయ్యాక అమ్మాయిని తీసుకొని వచ్చి రాంబాబుకి ఎదురుగా కూర్చోబెట్టారు. రాంబాబు తలెత్తి చూశాడు. ఆ అమ్మాయే. తనతో రైల్లో గంటలకొద్దీ గలగల నవ్వుతూ మాట్లాడిన అమ్మాయి. దూరంగా బామ్మగారు కూడా నిల్చుని కనబడ్డారు. ఆ అమ్మాయి కూడా మెల్లిగా తలయెత్తి చూసి ఆశ్చర్యపోయింది. వెంటనే మెల్లగా నవ్వింది. రాంబాబు జవాబుగా నవ్వలేదు. పైగా ఆలోచనలో పడ్డాడు.

రాంబాబు నాన్నగారు, అమ్మాయి నాన్నగారి దగ్గర సెలవు తీసుకొని బయటకు వస్తూ అన్నాడు. ఏ సంగతీ కబురంపుతాములెండి అని. రాంబాబు ఆటో ఎక్కుతూండగా వాళ్ల నాన్న అడిగాడు. ఏరా అమ్మాయి చందనపు బొమ్మలా వుంది కదూ. కట్నంకూడా జాస్తిగానే ఇస్తానన్నారు అని. రాంబాబు మౌనంగా ఆటో ఎక్కాడు. ఆటో కదిలింది. ఓ నిముషం తరువాత మళ్లీ అడిగాడు రాంబాబు నాన్న. "ఏరా అమ్మాయి నచ్చినట్టేనా" అని. రాంబాబు వెంటనే నచ్చలేదు అన్నాడు. ఇదేమిట్రా అబ్బాయ్. ఇంతకుముందు నువ్వుచూసిన అమ్మాయిలలోకి ఈ అమ్మాయి ఎంతో బాగుంది అచ్చం లక్ష్మీదేవిలా. నీకు నచ్చకపోవడం ఏమిటి రాంబాబు తల్లి ఆశ్చర్యపోతూ అంది. రాంబాబుకు కారణం ఏం చెప్పాలో తెలియక నీళ్లు నములుతున్నాడు. నిజమే తనకు ఆ అమ్మాయి, ఆమె అందం అన్నీ నచ్చింది. కాని, రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఆ అమ్మాయి వంకే తదేకంగా తినేస్తున్నట్లు మిగతా ప్రయాణీకులు ఎలా చూశారు. ఒకవేళ తనూ ఆ అమ్మాయిని పెళ్లిచేసుకొని బయటకు వెళితే రోడ్డుమీద అందరూ తన భార్యవైపే తినేశేలా చూస్తారు.

అందుకే మరీ అంత అందమైన అమ్మాయిని చేసుకోవడం తనకు ఇప్పుడు ఇష్టమనిపించలేదు. పర్యవసానంగా మరో పెళ్లి చూపులకు రాంబాబు సిద్ధమయిపోయాడు.

*